# మాడ్గులలో 108 ప్రారంభం



మాడ్గులలో 108ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

మాడ్గుల, డిసెంబర్ 13 : మాడ్గుల ప్రభుత్వ దవాఖానకు ప్రభుత్వం 108 అంబులెన్స్‌ను కేటాయించింది. శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలోని నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

- ఎంపీడీవో వెంకటమ్మ
- ముకునూరులో గ్రామసభ
- పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై అవగాహన



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటమ్మ

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 13 : పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని ఎంపీడీవో వెంకటమ్మ అన్నారు. మండల పరిధిలోని ముకునూరులో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. స్వచ్ఛత పాటిస్తే రోగాలు దరిచేరవన్నారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, చెత్త సేకరణ, కోతుల బెడద, తడి, పొడి చెత్త వేరు చేసి ఎరువుల తయారీ, ఉపాధి పనులు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల పనితీరు తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం భాగ్యమ్మ

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 13 : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీఎం కప్ పోటీల్లో డివిజన్ స్థాయిలో విజేతలుగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను శుక్రవారం ఆమె అభినందించా రు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 11, 12, 13 తేదీల్లో షాద్‌నగర్‌లోని మినీ స్టేడియంలో డివిజన్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీడీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డుకు ప్రహరీ నిర్మించాలి



ఏఎంసీ చైర్‌పర్సన్ గీతానర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్

ఆమనగల్లు, డిసెంబర్ 13 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు ప్రహరీని నిర్మించాలని మున్సిపల్ కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్ సింగ్ శుక్రవారం ఏఎంసీ చైర్‌పర్సన్ గీతానర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మార్కెట్ యార్డు ఆరో వార్డుకు అనుసరించి ఉంటుందని, ఇటీవల కురిసిన వర్షాలకు యార్డు చుట్టూ ఉన్న ప్రహరీ ఒక చోట కూలిపోయిందన్నారు. ప్రహరీ కూలడంతో యార్డులో పందులు తిరుగుతున్నాయని, పాములు కాలనీలోకి వస్తున్నాయన్నారు. స్పందించిన చైర్‌పర్సన్ మార్కెట్ ప్రహరీని పరిశీలించి త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శ్రీనివాస్, అశోక్, మల్లేశ్, నందు, శ్రీశైలంయాదవ్, బ్రహ్మం, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రకాశ్, నర్సింహ గౌడ్, శ్రీను, శ్రీనివాసచారి ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై కార్యదర్శులకు శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో అరుంధతి, పంచాయతీ కార్యదర్శులు

కొత్తూరు, డిసెంబర్ 13: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాస్టర్ ట్రైనర్ పీఆర్ ఏఈ శిక్షణ ఇస్తూ పలు అంశాలపై అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడు తూ.. కొత్తూరు మండల పరిధిలో మొత్తం 4,933 మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. శనివారం నుంచి సర్వే ప్రారంభమవుతుందని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ పరిధిలో..**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో శనివారం నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం అన్ని వార్డుల్లో సర్వే నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ బాలాజీ తెలిపారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సర్వే నిర్వహిస్తారని పేర్కొన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్లాట్, భూమి, ధ్రువపత్రాలు ఇచ్చి సహకరించాలని కోరారు.

## శంకర్‌పల్లి డీఐగా సమరంరెడ్డి



చేవెళ్ల రూరల్, డిసెంబర్ 13 : శంకర్‌పల్లి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా సమరం రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ.. నేర నియంత్రణకు పాటు పడుతామన్నారు.

## నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 13 : ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు. చైర్మన్, వైస్‌చైర్మన్ మంఖాల కరుణాకర్‌తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నూతన కమిటీ సభ్యులతో అల్లి దేవేందర్

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 13 : ఆశ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శంకర్‌పల్లిలో శుక్రవారం ఆశ వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు రూ.18 వేలు వేతనం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం శంకర్‌పల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ శంకపల్లి మండల అధ్యక్షురాలిగా నాగమణి, ప్రధాన కార్యదర్శిగా భవాని, కోశాధికారిగా స్వప్న, ఉపాధ్యక్షురాలిగా అనిత, సౌమ్య, సహాయ కార్యదర్శులుగా రేణుక, సలహాదారులుగా యాదమ్మతో పాటు 23 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

చేవెళ్లటౌన్, డిసెంబర్ 13 : సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించి సీఎం సహాయ నిధి నుంచి 80 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే యాదయ్య రూ.34.96 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అర్హులందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, నాయకులు తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఆలయంలో ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

కడ్తాల్, డిసెంబర్ 13 : తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్‌లో కొలువైన లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ అమృత, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు స్వామిగౌడ్, వెంకటయ్య, యాదయ్య, జంగిల్, ఆలయ అర్చకుడు నరసింహాచారి, నాయకులు హరిమోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు చెల్లించాలి



ఎంఈవో రాందాస్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మంచాల, డిసెంబర్ 13 : మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి పోచమోని కృష్ణ అన్నారు. శుక్రవారం ఎంఈవో రాందాస్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 16, 17 తేదీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట పిడికెడు బియ్యం, పిడికెడు పప్పుతో ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుందని తెలిపారు. అప్పులు చేసి మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికు ల జీవితాలతో చెలగాటమడుతున్నదన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు సరిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సీసీ కెమెరాల ఏర్పాటుకు 50 వేల చెక్కును అందజేస్తున్న దాత

చేవెళ్లటౌన్, డిసెంబర్ 13: ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు శుక్రవారం బ్లూరే మీడియా సంస్థకు చెందిన ప్రవీణ్ సీఐకి రూ.50వేల చెక్కును చేవెళ్ల పోలీసు స్టేషన్‌లో అందజేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు, దోపిడీలను, క్రైమ్‌ల నివారణకు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన దాతను సీఐ అభినందించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలి



బహుమతులను అందజేస్తున్న శ్రీనివాస్ శర్మ

కందుకూరు, డిసెంబర్ 13 : విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో ఎదగాలని ఎంపీడీవో గీత తెలిపారు. మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 2024 సీఎం కప్ క్రీడల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలను చాలెంజ్‌గా తీసుకోవాలని, పంతాలు పట్టింపులకు పోవద్దని కోరారు. గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిర్వహించిన కబడ్డీ పోటీలో తిమ్మాపూరు, మాదాపూరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, బాలికల కబడ్డీలో కందుకూరు, నేదునూరు పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. వాలీబాల్ క్రీడల్లో పులిమామిడి, కొత్తగూడ, బాలురు, తిమ్మాపూరు, మీర్‌ఖాన్‌పేట్, బాలికలు, ఖోఖో క్రీడల్లో నేదునూరు, మీర్‌కాన్‌పేట్ పాఠశాలలకు చెందిన బాలురు, బాలికల విభాగంలో పులిమామిడి, కందుకూరు పాఠశాలల విద్యార్థినులు విజయం సాధించారు. కార్యక్రమంలో ఎంఈవో నరసింహ, నేదునూరు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ శర్మ, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, పీఈటీలు ఎండీ అబ్దుల్లా, స్వామి, మల్లేశ్వరి, భాస్కర్, జావిద్, ఉపాధ్యాయుడు ఎండీ బషీర్, పీఆర్‌టీయూ నాయకులు బుచ్చయ్య, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుగ్గరాములు, వివిధ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న రాజశేఖర్ రెడ్డి

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 13 : శంకర్‌పల్లి మండల పరిధిలోని లక్ష్మారెడ్డిగూడలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి సహకరిస్తున్నారు. శుక్రవారం పీఏసీఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి రూ.లక్షా 5 వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాత రాజశేఖర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

# విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 13: అనుమతి లేకుండా బోరు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించినందుకు విధులకు ఆటంకం కలిగించారని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గండిచెరువు బిల్‌కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదైంది. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. గండిచెరువు గ్రామంలోని విష్ణుప్రియ, శివప్రియనగర్ వెంచర్‌లలోని వివాదాస్పద భూమిలో అనుమతి లేకుండా బోర్లు వేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి సూచనతో బిల్ కలెక్టర్ బండారి కుమార్, వాటర్‌మెన్ గిరీశ్ కలిసి అక్కడకు వెళ్లారు. బోర్లు వేసేందుకు అనుమతి తీసుకున్నారా అని ప్రశ్నించినందుకు అక్కడున్న జక్కా పాపిరెడ్డి, దీరజ్‌రెడ్డి తమను దూషించారని, విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సాయిలు మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటు

కడ్తాల్, డిసెంబర్ 13 : మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు జల్ల సాయిలు మృతి పార్టీకి తీరని లోటని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సాయిలు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లక్ష్మీనర్సింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి సాయిలు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలి దశ తెలంగాణ ఉద్యమంలో సాయిలు కీలకంగా వ్యవహరించారని తెలిపారు. సాయిలు కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం ఆయన సాయిలు అంతిమయాత్రలో పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, మాజీ సర్పంచ్ భారతమ్మానర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీ రాములు, బీఆర్‌ఎస్ చరికొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయగౌడ్, నాయకులు దుర్గయ్య, గోపాల్, లక్ష్మయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

# లోయపల్లిలో భక్తిశ్రద్ధలతో ఇరుముడి పూజలు



లోయపల్లిలో ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న చైర్మన్

మంచాల, డిసెంబర్ 13 : మండల పరిధిలోని లోయపల్లిలో హనుమాన్ ఇరుముడి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని పూజలు నిర్వహించారు. 41రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో మాల ధరించిన భక్తులు ఇరుముడులతో మద్దిమడుగు ఆలయానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ నాయక్, నరేందర్‌రెడ్డి గ్రామస్తులు మోతీరాం నాయక్, రాంరెడ్డి, దాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట, డిసెంబర్ 13 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామిడి చంద్రారెడ్డి కాలనీలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. దశలవారీగా పనులను పూర్తి చేయిస్తామని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. పనులు చేస్తున్న క్రమంలో అధికారులు తప్పకుండా పరిశీలించాలన్నారు. నాణ్యత లోపిస్తే సదురు కాంట్రాక్టర్‌పై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్ద బావి శోభా ఆనంద్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్

బడంగ్‌పేట, డిసెంబర్ 13: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆమె సూచించారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిజమైన పేద ప్రజలను గుర్తించి వారికే ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, డీఈఈ వెంకన్న, మేనేజర్ చంద్ర ప్రకాశ్‌రెడ్డి, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీతారామచంద్రస్వామి పూజలు



పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 13: మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గౌడ సంఘం ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి ఆలయ ధ్వజస్తంభ తొడుగు నిర్మాణంలో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మోతె మణెమ్మ రామలింగం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు శంకరయ్యగౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ బక్కి యాదయ్యగౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు కాటం భాస్కర్‌గౌడ్, సంఘం డైరెక్టర్లు వెంకటేశ్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, గూడెపు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక పూజలు

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 13 : దత్త జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని శివమారుతి గీత అయ్యప్ప మందిరంలోని దత్తత్రేయ స్వామి అలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అలయ అర్చకులు రవిశర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# జర్నలిస్టులపై దాడి .. హేయమైన చర్య



ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు ఫిర్యాదు చేస్తున్న మీడియా ప్రతినిధులు

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 13: జర్నలిస్టుపై దాడి చేసిన సినీనటుడు మోహన్‌బాబుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ మీడియా ప్రతినిధులు డిమాం డ్ చేశారు. జల్‌పల్లి ఫామ్ హౌస్ వద్ద సినీ నటుడు మోహన్‌బాబు జర్నలిస్టు రంజిత్‌పై చేసిన దాడిని నిరసిస్తూ హైదర్‌గూడ పిల్లర్ నెంబర్ 143 వద్ద నిరసన ర్యాలీ చేపట్టారు. జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హైదర్ ఉన్నీసాను కలిసి మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మోహన్‌బాబును వెంటనే అరెస్టు చేయాలని, గాయపడ్డ జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



తొండుపల్లి లో ఫిరంగి నాలా పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 13 : ఫిరంగి నాలను పరిశుభ్రంగా తయారు చేస్తానని కౌన్సిలర్ ప్రతినిధి పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీలోని తొండుపల్లి గ్రా మం 11వ వార్డు లో ఇండ్ల మధ్యలో నుంచి పురాతన ఫీరంగి నాలా ఉంది. అయితే నాలా పూర్తి గా అపరిశుభ్రంగా మారడంతో రాత్రి వేళ లో దోమలు, ఈగలతో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్ దంపతులు వారి సొంత నిధులతో గ్రామంలోని ఫిరంగి నాలాను పరిశుభ్రం చేసే పనులను శుక్రవారం ప్రారంభించారు. నాలాను పరిశుభ్రం చేయడంతో పాటు ముగురునీరు చేరకుండా చర్యలు తీసుకుంటానని వివరించారు. కార్యక్రమంలో కొండ పరమేష్‌గౌడ్, రాచమల్ల సురేష్,దొడ్డ పెంటయ్య, కొండ దర్శన్‌గౌడ్, శంకర్, నాగరాజు పాల్గొన్నారు.